సాక్షి విజయవాడ సిటీ

ఎన్టీఆర్ జిల్లా

శనివారం । 21 । అక్టోబర్ । 2023



బందరులో శాంతి ర్యాలీ

మచిలీపట్నంటౌన్: పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ శుక్రవారం ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా మచిలీపట్నంలో శాంతి ర్యాలీ నిర్వహించారు.



కలెక్టర్‌ను కలిసిన ఆర్డీవో

చిలకలపూడి(మచిలీపట్నం): బందరు ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన ఎం.వాణి శుక్రవారం కృష్ణా కలెక్టర్ పి.రాజాబాబును మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శుక్రవారం 525.50 అడుగుల వద్ద ఉంది. ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 7,987క్యూసెక్కులు విడుదలవుతోంది.

న్యూస్‌రీల్

దసరా ఉత్సవాల్లో 24/7 వైద్య సేవలు



లబ్బీపేట(విజయవాడతూర్పు): వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో దసరా మహోత్సవాల్లో 24 గంటలూ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని అన్నారు. అనారోగ్యానికి గురైన వారికి ఉచితంగా వైద్యం అందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. కాగా శుక్రవారం మూలా నక్షత్రం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో వైద్య శిబిరాల్లోని వైద్యులు, సిబ్బందిని ఆమె అప్రమత్తం చేశారు. నిరంతరం వైద్య శిబిరాల్లో విధులు నిర్వర్తిస్తున్న వారిని అప్రమత్తం చేస్తూ, నీరసించిన వారికి తక్షణ వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఓం టర్నింగ్ పాయింట్ వద్ద స్పృహ కోల్పోయిన భక్తుడికి చికిత్స అందించడం ద్వారా సాధారణ స్థితికి వచ్చారు. అనంతరం 108 ద్వారా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ ఎవరికైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే ఆస్పత్రులకు తరలించాలని సూచించారు.

డీఈఐఈడీ పరీక్షల్లో 69.63 శాతం ఉత్తీర్ణత

పన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఆగస్టులో ఏపీ ప్రభుత్వ పరీక్షల విభాగం నిర్వహించిన డీఈఐఈడీ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి 69.63 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక తెలిపారు. ఆగస్టు పది నుంచి 17వ తేదీ వరకూ ఈ పరీక్షలు జరిగాయని అందులో 1,808 మంది హాజరు కాగా అందులో 1,259 మంది ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. ఉత్తీర్ణతకు సంబంధించిన డమ్మీ మార్కులిస్టు వెబ్‌సైట్ నుంచి పొందవచ్చని తెలిపారు. రీకౌంటింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు, సబ్జెక్టును సూచిస్తూ తగిన రుసుం చెల్లించిన చలానాతో పాటుగా డమ్మీ మార్క్స్ మెమోరాండమ్ నకలు, స్వీయ చిరునామాతో కూడిన ఎన్వలప్ కవర్‌ను దరఖాస్తుకి జతచేసి ఈ నెల 28వ తేదీ లోపు సంచాలకులు, ప్రభుత్వ పరీక్షల విభాగం గొల్లపూడి వారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. మార్కుల రీకౌంటింగ్‌కి సంబంధించిన ఫీజు ఒక్కో సబ్జెక్టుకి రూ.500లను ఏపీసీఎఫ్ఎంఎస్ సిస్టమ్ ద్వారా మాత్రమే చెల్లించాలని, ఎటువంటి డిమాండ్ డ్రాఫ్టులు అంగీకరించరని పేర్కొన్నారు.

రద్దయిన రైళ్లు పునరుద్ధరణ

లక్ష్మీపురం(గుంటూరు పశ్చిమ) : సౌత్ సెంట్రల్ రైల్వే గుంటూరు డివిజన్ ప్రయాణికుల సౌకర్యార్థం దసరాను పురస్కరించుకుని గతంలో రద్దయిన రైళ్లను ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు పునరుద్ధరించినట్టు సీనియర్ డీసీఎం దినేష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. నంబర్ 07783 విజయవాడ–గుంటూరు రైలు, 07779 గుంటూరు–మాచర్ల, 07580 మాచర్ల–నడికుడి, 07579 నడికుడి–మాచర్ల, 07780 మాచర్ల–గుంటూరు, 07788 గుంటూరు–మాచర్ల రైళ్లను ఈనెల 23 నుంచి 26 వరకు కేటాయించినట్టు తెలిపారు.



నాట్య సౌరభం.. నృత్యం చేస్తున్న కళాకారిణి



- మూలానక్షత్రం నేపథ్యంలో కిక్కిరిసిన దుర్గమ్మ కొండ
- సరస్వతీ దేవిగా కొలువుదీరిన అమ్మవారు
- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

జనఝరి.. భక్తి హారతి

చదువుల తల్లికి భక్త నీరాజనం



పునర్దర్శన ప్రాప్తిరస్తు.. అమ్మవారిని దర్శించుకుని వస్తున్న భక్తులు

సరస్వతీ దేవిగా దుర్గమ్మ

అశేష భక్తజనావళి జయజయధ్వానాలతో ఇంద్రకీలాద్రి మార్మోగింది. అక్షర ప్రదాయిని వైదేహి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో దుర్గమ్మ ఆలయం పోటెత్తింది. దసరా శరన్నవ రాత్రి ఉత్సవాల్లో శుక్రవారం జగన్మాత జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజున సర్వస్వతీ దేవిగా కొలువుదీరారు. గురువారం అర్ధరాత్రి నుంచే అమ్మవారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఉదయమంతా భక్తి పారవశ్యం, సాయంత్రం సాంస్కృతిక వైభోగంతో ఇంద్రగిరి మెరిసిపోయింది.



సత్కారం.. సీఎం వైఎస్ జగన్‌కు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న మంత్రులు కొట్టు సత్యనారాయణ, జోగి రమేష్, ఎమ్మెల్యేలు వెలంపల్లి, మల్లాది, ఆలయ అర్చకులు తదితరులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దసరా మహోత్సవాలలో అత్యంత కీలకమైన మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసు, రెవెన్యూ, దేవదాయ శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలు తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. వినాయకుడి గుడి నుంచి ప్రారంభమైన భక్తులు అమ్మవారిని దర్శించుకొని కొండ దిగేందుకు మూడు నుంచి నాలుగు గంటలు పట్టిందని భక్తులు పేర్కొంటున్నారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకూడదనే భావనతో అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ప్రతి ఒక్కరిని క్యూలైన్‌లోనే కొండపైకి అనుమతించారు.



పూజలు ఇలా..

తెల్లవారుజామున అమ్మవారికి సరస్వతీదేవిగా అలంకరణ, పూజా కార్యక్రమాల అనంతరం 1.20 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, సీపీ టి.కె.రాణా దంపతులు, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఈవో కేఎస్ రామారావు దంపతులు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, పాలక మండలి సభ్యులు అమ్మ వారిని తొలి దర్శనం చేసుకుని పూజలు జరిపించుకున్నారు. అనంతరం భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతించారు. సాయంత్రం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

21 గంటల పాటు దర్శనాలు..

శుక్రవారం తెల్లవారుజామున 1.20 గంటలకు దర్శనం ప్రారంభమై అర్ధరాత్రి 12 గంటల వరకు కొనసాగింది. ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారికి పంచభోగాలు, మధ్యాహ్నం 3.20 నుంచి 4.10 వరకూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పణ, సాయంత్రం 6.30 గంటల నుంచి 7.30 గంటలకు వరకు అమ్మవారికి మహానివేదన, పంచహారతుల నిమిత్తం దర్శనం నిలిపివేశారు. మిగిలిన 21 గంటల పాటు గంటకు సుమారు పదివేల చొప్పున 2.10 లక్షల మందికి అమ్మవారి దర్శనం కల్పించారు. సరస్వతీదేవి అలంకారంలో దుర్గమ్మను మాజీ మంత్రి పుష్పశ్రీవాణి, ఎంపీ కేశినేని నాని, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

నిండిన కంపార్టుమెంట్లు

అమ్మవారిని సరస్వతీదేవిగా దర్శించుకునేందుకు విజయవాడ, ఉభయ కృష్ణా, గుంటూరు జిల్లాలతో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. వినాయకుడి గుడి నుంచి క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. దీంతో వీఎంసీ కార్యాలయం వంతెన భక్తులతో కిటకిటలాడింది. ఓ దశలో భక్తుల రద్దీ కంపార్టుమెంట్లను దాటి కనకదుర్గ ఫ్లై ఓవర్ దిగువన నుంచి శనేశ్వరాలయం వద్దకు చేరింది. రాత్రి ఒంటి గంటకు క్యూలైన్‌లోకి చేరిన భక్తులు మూడు, నాలుగు గంటల్లోనే అమ్మవారి దర్శనం పూర్తి చేసుకుని కొండ దిగువకు చేరుకున్నారు. పోలీస్ కమిషనర్ టి.కె. రాణా భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సూచనలు ఇచ్చారు.

అడ్డదారి దర్శనాలకు అడ్డుకట్ట

మూలా నక్షత్రంను పురస్కరించుకుని సరస్వతీదేవిగా అమ్మవారి దర్శనంలో సామాన్య భక్తులకు పెద్ద పీట వేస్తామని చెప్పిన పోలీసులు, రెవెన్యూ అధికారులు ఆ దిశగానే చర్యలు తీసుకున్నారు. గురువారం అర్ధరాత్రి ఆలయం చుట్టూ ఉన్న గేట్లకు తాళాలు వేసిన కలెక్టర్ ఢిల్లీరావు ఆలయం లోపల ఉండి అడ్డదారి దర్శనాలకు అడ్డుకట్ట వేశారు.

ప్రత్యేక ఆర్జిత సేవలకు డిమాండ్

మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని సరస్వతీదేవి అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక ఆర్జిత సేవల్లో ఉభయదాతలు విశేషంగా పాల్గొన్నారు. ప్రత్యేక ఖడ్గమాలార్చన, ప్రత్యేక కుంకుమార్చన, ప్రత్యేక చండీ హోమం, ప్రత్యేక శ్రీచక్రనవార్చనలో ఉభయదాతలు విశేషంగా పాల్గొన్నారు.

దుర్గగుడిపై నేడు

- తెల్లవారుజామున 4 గంటలకు అమ్మవారి దర్శనం
- ఉదయం 5 గంటలకు ఖడ్గమాలార్చన
- ఉదయం 7.10 గంటలకు కుంకుమార్చన
- ఉదయం 8 గంటలకు శ్రీచక్రనవార్చన
- ఉదయం 8 గంటలకు చండీహోమం
- సాయంత్రం 5 గంటలకు మహామండపం ఆరో అంతస్తులో అర్చక సత్కార సభ
- సాయంత్రం 6 గంటలకు ఆది దంపతుల నగరోత్సవ సేవ
- సాయంత్రం 6.30 గంటల నుంచి 7.30 గంటల వరకు అమ్మవారికి మహానివేదన, పంచహారతులు, చతుర్వేద స్వస్తి
- రాత్రి 11 గంటల వరకు అమ్మవారి దర్శనం



హంస ముస్తాబు.. తెప్పోత్సవానికి సిద్ధమవుతున్న హంస వాహనం



అ.. అమ్మ.. చిన్నారికి అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు

నేటి అలంకారం

లలితా త్రిపుర సుందరీదేవి



దసరా ఉత్సవాలలో భాగంగా ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ శనివారం లలితా త్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనమివ్వనున్నారు. అమ్మవారు శ్రీచక్ర అధిష్టానశక్తిగా, పంచదశాక్షరీ మహామంత్రాది దేవతగా వేం చేసి, ఆరాధించే భక్తులను, ఉపాసకులను అనుగ్రహిస్తోంది. శ్రీలక్ష్మీదేవి, శ్రీ సరస్వతీదేవి, ఇరు వైపులా వింజామరలతో సేవిస్తూ ఉండగా చిరు మందహాసంతో వాత్సల్య రూపిణిగా చెరకుగడను చేతబట్టుకుని శివుని వక్షస్థలంపై కూర్చుని లలితా త్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చే సమయంలో పరమేశ్వరుడు త్రిపురేశ్వరుడిగా, అమ్మ వారు త్రిపుర సుందరీదేవిగా పూజలందుకుంటారు.

సంధ్యా సంబరం.. నగరోత్సవం



మేళతాళాలు, మంగళవాయిద్యాలు, చిన్నారుల కోలాట నృత్యాలు, కేరళ వాయిద్యాల నడుమ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి నగరోత్సవం శుక్రవారం కనుల పండువగా.. వైభవోపేతంగా సాగింది. ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వరస్వామి వారి ఆలయం సమీపంలోని యాగశాల నుంచి ఆది దంపతుల నగరోత్సవం బయలుదేరింది. ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీపై ఆదిదంపతులు కొలువై ఉండగా నగరోత్సవం మహామండపం, గోశాల, కనకదుర్గనగర్, ఘాట్‌రోడ్డు మీదుగా అమ్మవారి ఆలయానికి చేరుకుంది. రాజగోపురం ఎదుట ఆదిదంపతులకు అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.



కొండంత క్యూ.. అమ్మవారి దర్శనం కోసం క్యూ లైన్లో వేచి ఉన్న భక్తులు

విస్తరిస్తున్న ప్రకృతి

ప్రభుత్వ ప్రోత్సాహంతో రైతుల్లో పెరుగుతున్న ఆసక్తి

పెనుగంచిప్రోలు(జగ్గయ్యపేట): ప్రకృతి వ్యవసాయం.. ప్రస్తుతం ఎక్కడ చూసిన దీని గురించే మాట్లాడుతున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, మేధావులు అందరూ ఈ అంశంపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. ఎరువులు, పురుగు మందులతో పండించిన పంట ఉత్పత్తులతో మానవ ఆరోగ్యానికి ముప్పు తప్పదని పరిశోధనల్లో వెల్లడవుతున్న తరుణంలో ప్రకృతి వ్యవసాయమే ప్రత్యామ్నాయంగా కనిపిస్తోంది. రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగించి సాగు చేయటం వల్ల సాగు ఖర్చులు పెరిగి, పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్న పరిస్థితులు మనం చూస్తున్నాం. అసలు వాటి జోలికి వెళ్లకుండా ప్రకృతిలో లభించే సహజ సిద్ధమైన కషాయాలతో సాగు చేపట్టి నాణ్యమైన పంటలను ఉత్పత్తి చేయటానికి రైతులు ప్రకృతి సాగు వైపు దృష్టి సారిస్తున్నారు. ప్రభుత్వ సహకారం, కమ్యూనిటీ నేచర్ ఫార్మింగ్ సిబ్బంది సాయంతో ప్రకృతి వ్యవసాయం ముందుకు సాగుతోంది. ముఖ్యంగా మహిళా సంఘాలకు ప్రకృతి వ్యవసాయం, ఇంటి పెరట్లో కూరగాయలు పెంచుకునే వారికి కిచెన్ గార్డెన్స్‌పై అవగాహన కల్పిస్తున్నారు.



అనిగండ్లపాడులో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న వరి

కషాయాలు, జీవామృతాలు..

- కాయ తొలుచు పురుగు, కాండం, ఆకులు తొలిచే పురుగుల నివారణకు వావిలాకు కషాయం, బ్రహ్మాస్త్రం, అగ్నాస్త్రం కషాయాల ద్వారా పెద్ద పురుగు చంపటానికి, పంటలను నాశనం చేసే పురుగుల నివారణ సాధ్యమవుతుంది.
- వీటిల్లో బ్రహ్మాస్త్రం ఆవుపంచకం, వేప ఆకు, ఉమ్మెత్త ఆకు, బొప్పాయి ఆకు, ఆముదం ఆకు, కానుక ఆకు కలిపి తయారు చేస్తారు.
- అలాగే అగ్నాస్త్రంలో ఆవు పంచకం, వేపాకు, ఉమ్మెత్త ఆకుతో పాటు పొగాకు, జిల్లేడుతో, వెల్లుల్లితో కషాయం చేస్తారు.
- మరోవైపు బీజామృతంతో విత్తనశుద్ధి, ద్రవ జీవామృతంతో భూమి సారవంతం, తెగుళ్ల నివారణ, ఘన జీవామృతం పంటలు బాగా పెరిగేందుకు, భూమి లోపల హాని చేసే పురుగుల నివారణకు, పంటకు సరిపడ శక్తి ఉండేందుకు వినియోగిస్తున్నారు. వీటిని రైతులు తయారు చేసుకుని ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు.

ఆరోగ్యకరమైన ఉత్పత్తులు..



ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటల ఉత్పత్తుల్లో ఎటువంటి దుష్ప్రభావం ఉండదు. పెనుగంచిప్రోలు మండలంలో అనిగండ్లపాడు, పెనుగంచిప్రోలు గ్రామాల్లో ఈ ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఎక్కువగా దృష్టి పెట్టారు. ప్రకృతి వ్యవసాయం , గృహాల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేసుకుకోవాలన్నా, రైతులకు కషాయాల తయారీపై కూడా అవగాహన కల్పిస్తాం. – జి. మన్నూరప్ప, సబ్ డివిజనల్ యాంకర్, ప్రకృతి వ్యవసాయ విభాగం

ప్రభుత్వ ప్రోత్సాహం..



ప్రకృతి వ్యవసాయం సాగుకు ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహాన్నిస్తోంది. జిల్లాలో ఎకరం చొప్పున 18,100 ఎకరాల్లో 18,100 మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. కషాయాలు, ఘన, ద్రవ జీవామృతాలు, కషాయాల తయారీపై సిబ్బంది రైతులకు అవసరమైన శిక్షణ ఇస్తున్నారు. ప్రకృతి వ్యవసాయంతో రైతులకు నాణ్యమైన ఉత్పత్తులు రావటంతో పాటు గిట్టుబాటు ధరలు కూడా లభిస్తాయి. కిచెన్ గార్డెన్స్‌పై కూడా మహిళలకు అవగాహన కల్పిస్తున్నాం

– విజయకుమారి, డీపీఎం, ప్రకృతి వ్యవసాయం, ఎన్టీఆర్ జిల్లా

పేదల సీఎం వైఎస్ జగన్

ఎమ్మెల్యే మల్లాది విష్ణు



క్యాన్సర్ పేషంట్ వైద్యానికి రూ.14 లక్షల ఎల్‌ఓసీ సాయం అందజేస్తున్న మల్లాది విష్ణు

మధురానగర్(విజయవాడసెంట్రల్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న పేషంట్‌కు అన్ని విధాలా అండగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే.. ప్రకాష్ నగర్ కు చెందిన శీల రాఘవేంద్రరావు(41) రెండేళ్ల క్రితం బ్లడ్ క్యాన్సర్ బారిన పడ్డారు. ఎడమ భుజానికి వ్యాధి తీవ్రత ఎక్కువ ఉండటంతో.. వైద్యం చేయించుకునేంత ఆర్థిక స్తోమత లేక ఎమ్మెల్యే మల్లాది విష్ణుని కలిసి పరిస్థితిని వివరించారు. కుటుంబసభ్యుల అభ్యర్థనను పరిశీలించిన మల్లాది విష్ణు.. సమస్యను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. జగనన్న ఆణి ముత్యాలు అవార్డుల ప్రదానోత్సవానికి ఏ కన్వెన్షన్‌కు విచ్చేసిన సీఎం జగన్‌మోహన్ రెడ్డికి వారి కుటుంబ దయనీయ స్థితిని వివరించారు. దీంతో స్పందించిన ముఖ్యమంత్రి.. రాఘవేంద్రరావును ఆదుకునేందుకు తక్షణ సాయంగా గంటలోనే సీఎం ఆర్‌ఎఫ్ నుంచి రూ. లక్ష మంజూరు చేశారు. అలాగే మెరుగైన వైద్య సహాయం అందించేందుకు అన్నిరకాల చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాజాగా మరో రూ. 14 లక్షల ఎల్‌ఓసి పత్రాన్ని విడుదల చేయగా.. సత్యనారాయణపురంలోని గాయత్రీ కన్వెన్షన్ హాల్ నందు శుక్రవారం ఎమ్మెల్యే మల్లాది విష్ణు అందజేశారు.

భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

కృష్ణలంక(విజయవాడతూర్పు): ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు, వారికి సహకరించిన ఐదుగురికి రెండేళ్ల జైలు శిక్ష, జరిమానా విధిస్తూ 12వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి పి.భాస్కరరావు శుక్రవారం తీర్పు వెల్లడించారు. నిల్లా దుర్గాప్రసాద్ కుటుంబంతో కలిసి విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లో నివాసం ఉంటూ జ్యూయలరీ షాపు నిర్వహిస్తుంటాడు. అదే షాపులో పని చేసే మజ్జి సింహాచలంతో దుర్గాప్రసాద్ భార్య నిల్లా మల్లికా నాగ కోట సోమేశ్వరీ వివాహేతర సంబంధం పెట్టుకుంది. వీరికి అడ్డుగా ఉన్న భర్తను తొలగించేందుకు ఇద్దరు కలిసి పథకం పన్నారు. 2016 నవంబర్ 15న దుర్గప్రసాద్ కళ్లల్లో కారం చల్లి రోగలి బండతో తలపై మోది హత్య చేశారు. అనంతరం సింహాచలం మరో ఐదుగురి సహకారంతో మృత దేహాన్ని తీసుకెళ్లి గుణదల రైల్వే ట్రాక్ పక్కన పడేసి వెళ్లిపోయారు. మర్నాడు మృతుని భార్య తనకు ఏమీ తెలియనట్లు తన భర్త దుర్గాప్రసాద్ కనిపించడం లేదని అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తులో దుర్గప్రసాద్‌ను భార్య సోమేశ్వరి ప్రియుడితో కలిసి హత్య చేసినట్లు నిర్ధారణ అయింది. సోమేశ్వరి, సింహాచలంకు జీవిదు ఖైదు, రూ.10 వేలు జరిమానా, వారికి సహకరించిన మరో ఐదుగురికి రెండేళ్ల జైలు శిక్ష, రూ.4వేలు జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు.

చెక్కు బౌన్స్ కేసులో ఏడాది జైలు

ఉయ్యూరు: చెక్కు బౌన్స్ కేసులో నిందితురాలికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ ఉయ్యూరు 10వ అదనపు మెట్రోపాలిటిన్ న్యాయమూర్తి కె.శ్రీహరి తీర్పునిచ్చారు. ఉయ్యూరుకు చెందిన సుజాత వద్ద లక్ష్మి 2016లో 2.75 లక్షలు అప్పుగా తీసుకుంది. ఆ బాకీ నిమిత్తం 2018లో ఎస్‌బీఐ పామర్రు బ్రాంచి పేరున చెక్కు ఇచ్చారు. ఆ చెక్కు బ్యాంకులో చెల్లకపోవటంతో సుజాత కోర్టును ఆశ్రయించారు. కేసును న్యాయమూర్తి కె.శ్రీహరి శుక్రవారం విచారించి నిందితురాలు లక్ష్మికి ఏడాది జైలు శిక్ష, రూ.4.15 లక్షలు పరిహారం సుజాతకు చెల్లించాలని తీర్పు వెల్లడించారు.

స్మృతివనం పనుల పరిశీలన

లబ్బీపేట(విజయవాడతూర్పు): విజయవాడ స్వరాజ్య మైదానంలో నిర్మాణంలో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహం, స్మృతి వనాన్ని ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి అన్నారు. ఇందుకోసం ప్రతిరోజూ 500 మంది కార్మికులు నిర్మాణ పనుల్లో నిమగ్నమైనట్లు తెలిపారు. విగ్రహ నిర్మాణ పనులను ఆమె శుక్రవారం విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి పరిశీలించారు. సుందరీకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్మృతి వనం పనులు త్వరగా పూర్తి చేసి నవంబర్ 26న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జాతికి అంకితం చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఆమె వెంట జోనల్ మేనేజర్ సీతారాం, డెప్యూటీ జోనల్ మేనేజర్ రహీమ్, కేపీసీ ప్రాజెక్టు డైరెక్టర్ పి.వాసుదేవరావు, ప్రాజెక్ట్ మేనేజర్ కె.కృష్ణమోహన్ తదితరులు ఉన్నారు.


పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

రోడ్డు ప్రమాదంలో సీఆర్పీ దుర్మరణం

జి.కొండూరు: ఆగి ఉన్న మినీ ట్రక్కు వాహనాన్ని స్కూటీ ఢీకొన్న ఘటనలో సీఆర్పీగా పనిచేస్తున్న మహిళ అక్కడికక్కడే మృతి చెందారు. వివరాలలోకి వెళ్తే...ఎన్టీఆర్ జిల్లా మైలవరానికి చెందిన కోనేరు సరితారాణి(40) వెల్వడం ప్రభుత్వ హైస్కూల్లో సీఆర్పీ క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. విజయవాడలోని బంధువుల ఇంటికి వెళ్లేందుకు మైలవరం నుంచి తన స్కూటీపై కుమారుడు ప్రదీప్‌తో కలిసి శుక్రవారం సాయంత్రం బయలుదేరారు. వెలగలేరు గ్రామంలోకి రాగానే ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి రహదారి పక్కన ఆగి ఉన్న మినీ ట్రక్కు వాహనం డోరును ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో రహదారిపై పడిపోయిన సరితారాణి అక్కడికక్కడే మృతిచెందగా కుమారుడికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని విజయవాడలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. మృతురాలికి భర్త, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ధర్మరాజు తెలిపారు.


సరితరాణి(ఫైల్)

ట్రాలీ లారీ డ్రైవర్‌కు ఆరు నెలలు జైలు

గన్నవరం: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతికి కారకుడైన ట్రాలీ లారీ డ్రైవర్‌కు ఆరు నెలలు జైలుశిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ శుక్రవారం గన్నవరం 12వ ఏఎంఎం కోర్టు తీర్పునిచ్చింది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కేసరపల్లిలో జాతీయ రహదారి బైపాస్ వద్ద 2018 జనవరి 3వ తేది రాత్రి విజయవాడ వైపు వెళ్తున్న ట్రాలీ లారీ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న విజయవాడలోని రామకృష్ణపురానికి చెందిన షేక్ బాషా మృతి చెందాడు. ఈ ప్రమాదానికి కారకుడైన ఒడిశాకు చెందిన ట్రాలీ లారీ డ్రైవర్ కృష్ణ సాహుపై కేసు నమోదు చేయడంతో పాటు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో నేరం రుజువు కావడంతో నిందితుడైన కృష్ణ సాహుకు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు ఇచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో రెండు నెలలు జైలుశిక్షను పొడిగించాలని జడ్జి తీర్పులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.

● జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహానికి దరఖాస్తు చేసుకోండి

చిలకలపూడి(మచిలీపట్నం): జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమశాఖ డెప్యూటీ డైరెక్టర్ షేక్ షాహిద్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 ప్రిలిమినరీలో అర్హులైన అభ్యర్థులు జ్ఞానభూమి వెబ్‌సైట్‌లో నవంబరు 4వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

TENDER NOTICE
For Errection of Exhibition Stalls Details Available in lepakshihandicrafts.gov.in/tenders.html Submit estimate before 25/10/23

HINDUJA LEYLAND FINANCE

కార్పొరేట్ ఆఫీస్ : 27A, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, CIN: U65993MH2008PLC384221.
బ్రాంచ్ ఆఫీస్ : రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్, విజయవాడ-520008

అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్షన్ 13(2)తో చదువబడే సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొంటూ **మెస్సర్స్ హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HLF)** అధీకృత అధికారి **02.08.2022** తేదీ గల డిమాండ్ నోటీస్ జారీచేసి సదరు నోటీస్ అందిన తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతలను కోరారు.
రుణగ్రహీత(లు) మరియు సహ రుణగ్రహీత(లు) చట్టబద్ధమైన కాలవ్యవధిలోగా సదరు మొత్తాని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8కి అనుగుణంగా సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొంటూ అధీకృత అధికారి దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 మరియు 9 క్రింద దిగువ పట్టికలో మరింత పూర్తిగా మరియు వివరంగా తెలియజేసిన ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆ విధంగానే, ఉన్నది ఉన్నట్టుగా మరియు అక్కడ ఏమున్నది అదే స్థితిలో మరియు ఎటువంటి సహాయం లేని ప్రాతిపదికపైనా"** ప్రజల నుండి సీల్డ్ బిడ్లు కోరడం ద్వారా **05.12.2023న 16.00 గంటలకు** విక్రయించబడునని ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. వేలం అమ్మకంలో పాల్గొనదలచిన వారు తమ బిడ్లను RPAD ద్వారా మాత్రమే KYC డాక్యుమెంట్లతోపాటు అధీకృత అధికారి M/s HLF, రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్, విజయవాడ-520008 వారికి అడ్రస్ చేసి సీల్డ్ కవర్లలో A/C **M/s Cosmos రబ్బర్ (ఆంధ్రా) ప్రైవేట్ లిమిటెడ్** మరియు ఇతరుల ఆస్తుల అమ్మకం కొరకు ఆఫర్ అని పేర్కొంటూ **05.12.2023న 16.00 గంటలలోగా** దిగువ సంతకందారుకు పంపవలెను. **05.12.2023న 16.00 గంటలు** మరియు ఆతరువాత అందిన బిడ్లు తిరస్కరించబడతాయి. **05.12.2023న 16.00 గంటల వరకు** RPAD ద్వారా అందిన సీల్డ్ బిడ్స్ దిగువ తెలిపిన ప్రదేశంలో **07.12.2023న 16.30 గంటలకు** తెరువబడును. గెలుపొందిన బిడ్డరు అమ్మకం ధృవీకరణ అందిన తేదీ నుండి 15 రోజులలోగా మిగిలిన మొత్తం చెల్లించవలెను. పైన తెలిపిన విధంగా మిగిలిన మొత్తం డిపాజిట్ చేసిన మీదట మాత్రమే అమ్మకం పూర్తవుతుంది.

రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు మరియు చిరునామా	సెక్యూర్డ్ రుణం (రూ.)	ఆస్తి కొరకు నిర్ణయించిన రిజర్వు ధర	టైటిల్ వెరిఫికేషన్ కోసం ప్రదేశం
M/s Cosmos రబ్బర్ (ఆంధ్రా) ప్రైవేట్ లిమిటెడ్- రుణగ్రహీత, 32-8-17 మరియు 17-A, 32-2-6, మధు మహాలక్ష్మి కాంప్లెక్స్, మొగల్‌రాజపురం, విజయవాడ-520010 **శ్రీ సుబ్రమణ్యం మాగంటి-సహ రుణగ్రహీత,** 40-15-8/2, నందమూరివారి స్ట్రీట్, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట, కృష్ణాజిల్లా, ఆం.ప్ర., విజయవాడ-520010 **శ్రీ M V శ్రీనివాస్-సహ రుణగ్రహీత,** 40-15-8/2, నందమూరివారి స్ట్రీట్, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట, కృష్ణాజిల్లా, ఆం.ప్ర., విజయవాడ-520010 **M/s రాధాకృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ -సహ రుణగ్రహీత,** డోర్ నం. 7, ప్లాట్ నం. A7, 2-A5, సనత్‌నగర్ మెయిన్ రోడ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, హైదరాబాద్-500018 **M/s కృష్ణ ప్రియ ఆటోమొబైల్స్(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ - సహ రుణగ్రహీత,** 4-151, AP సీడ్స్ కార్పొరేషన్ ప్రక్కన, ప్రసాదంపాడు, కృష్ణా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521108 **M/s లీలాకృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ - సహ రుణగ్రహీత,** 40-15-8/2, నందమూరివారి స్ట్రీట్, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట, కృష్ణా జిల్లా, ఆం.ప్ర., విజయవాడ-520010 **M/s రాధా మాధవ్ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ - సహ రుణగ్రహీత,** 4,151, కరెన్సీ నగర్, AP సీడ్స్ కార్పొరేషన్ ప్రక్కన, NH-5, ప్రసాదంపాడు, కృష్ణా జిల్లా, విజయవాడ-521108	రూ. **44,23,44,676/-** (20.10.2023 నాటికి నలభైనాలుగు కోట్ల ఇరవై మూడు లక్షల నలభైనాలుగు వేల ఆరువందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) + తిరిగి చెల్లింపు జరిపే తేదీ వరకు తదుపరి వడ్డీ+ చట్టబద్ధమైన వ్యయాలు + లీగల్ వ్యయాలు+ అనుషంగిక చార్జీలు	రూ. **30,15,00,000/-** (ముప్పై కోట్ల పదిహేను లక్షల రూపాయలు మాత్రమే) **బయానా** టెండరు మొత్తంలో 25%	మెస్సర్స్ హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ 27A, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, **టెండరు తెరుచు ప్రదేశం** మెస్సర్స్ హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్, విజయవాడ-520008 **టెండరు తెరుచు తేది మరియు సమయం** **07.12.2023న 16.00 గంటలకు**

సంప్రదించవలసిన నంబర్లు : TNCHCHC000192, TNCHCHC000193 & TNCHCHC000194

సెక్యూర్డ్ ఆస్తి వివరణ : విజయవాడ ఈస్ట్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు గుణదల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోకి వచ్చినట్టి, కృష్ణా జిల్లా, విజయవాడ తాలూకా, గుణదల గ్రామం, సర్వే నం. 472/3 మరియు 473లో ఉన్న ప్లాట్ నం. 87 కలిగిన 6707.65 చ.గజాల విస్తీర్ణం గల ఆస్తి యావత్తు మరియు సరిహద్దులు. ఉత్తరం : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, దక్షిణం : పెయింట్ ఫ్యాక్టరీ ఆస్తి, తూర్పు : మిత్రా ఏజెన్సీ వర్క్ షాప్, పశ్చిమం: శ్రీధర్ ఇంజనీరింగ్ అండ్ రబ్బర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్.

గమనిక : కాబోయే కొనుగోలుదారులు డాక్యుమెంట్లను పరిశీలించుకొని, ఆస్తిని తనిఖీ చేసుకొని మరియు ఆస్తి యొక్క టైటిల్, స్వభావం మరియు స్థితికి సంబంధించి పూర్తిగా సంతృప్తి చెందిన తర్వాతనే వేలంలో పాల్గొనవలసిందిగా కోరబడుతున్నారు. ఆస్తి యొక్క టైటిల్ లేదా స్వభావానికి సంబంధించి ఏదైనా వివాదం తలెత్తిన సందర్భంలో అమ్మకం నిర్ధారణ తర్వాత రిఫండ్ ఇవ్వబడదు.

వేలం నియమ నిబంధనలు

1) ఆస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆ విధంగానే", ఉన్నది ఉన్నట్టుగా మరియు అక్కడ ఏమున్నది అదే స్థితిలో** విక్రయించబడుతున్నది.
2) ఆసక్తిగల పార్టీలు సదరు ఆస్తి కొనుగోలు కోసం RPAD ద్వారా అథరైజ్డ్ ఆఫీసర్, **M/s హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు అడ్రస్ చేసిన తమ టెండర్లను సీల్డ్ కవర్‌లో ఉంచి శ్రీ మధుసూదన శర్మ మరియు ఇతరుల ఆస్తి వేలం అమ్మకం కొరకు ఆఫర్ అని పేర్కొంటూ తమ టెండర్లను పంపవలెను. M/s హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున డిడితోపాటు సంప్రదించవలసిన నంబర్లు : TNCHCHC000192, TNCHCHC000193 & TNCHCHC000194 అని పేర్కొంటూ లేదా RTGS ద్వారా తమ టెండర్లను పంపవలెను. RTGS వివరాలు : అకౌంట్ హోల్డర్ పేరు : M/s హిందూజా లే ల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ అకౌంట్ నం. 3011253960, బ్యాంక్ పేరు : కొటక్ మహీంద్రా బ్యాంక్, అన్నాశాలై, చెన్నై-600002 A/C - కరెంట్ అకౌంట్, IFC Code-KKBK0000462 బయానా (Earnest Money Deposit) నిమిత్తం టెండరు మొత్తంలో 25% మొత్తాన్ని M/s హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున చెన్నై వద్ద చెల్లించబడేలా చెల్లించాలి. టెండరు విజయవంతం కాకపోతే ఈ మొత్తం వాపసు ఇవ్వబడును. M/s హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్, నంబరు 27A, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వారికి **05.12.2023న 16.00 గంటలకు** లేదా అలోగా టెండరు చేరవలెను.
3) సీల్డ్ కొటేషన్‌ను RPAD ద్వారా **05.12.2023 వరకు** స్వీకరించబడతాయి మరియు అవి **07.12.2023న 16.30 గంటలకు M/s హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్,** రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్, విజయవాడ-520008 వద్ద తెరువబడతాయి. కవర్లు తెరిచిన తర్వాత అత్యధిక టెండరుదార్లు ప్రకటించబడతారు.
4) అతని పేరున అమ్మకం కొట్టివేయబడినట్లు సమాచారం అందిన తరువాత 15 రోజులలోగా మిగిలిన అమ్మకం ప్రతిఫలం మొత్తం చెల్లించుటకు గెలుపొందిన బిడ్డరు విఫలమైతే అతను/ఆమె డిపాజిట్ చేసిన బయానా మొత్తం అధీకృత అధికారిచే ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా స్వాధీనం చేసుకోబడుతుంది.
5) రిజర్వు ధరకంటే తక్కువకు అందిన టెండర్లు తిరస్కరించబడతాయి.
6) గెలుపొందిన బిడ్డరు చట్టప్రకారం వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీ మొదలగువాటికి సంబంధించి కన్వేయన్స్ కొరకు చెల్లించదగు చార్జీలు/రుసుము చెల్లించాలి.
7) అమ్మకం క్రింద ఉన్నటువంటి ఆస్తికి సంబంధించి ఏదేని చార్జి, లీన్, తాకట్టు రుణభారాలు, ఆస్తి పన్ను లేదా ప్రభుత్వానికి లేదా ఎవరికైనా ఉన్నటువంటి ఇతర బకాయిల కొరకు అధీకృత అధికారి బాధ్యత వహించరు.
8) కాబోయే కొనుగోలుదార్లు వేలంలో పాల్గొనే ముందు ఆస్తిని చూసుకొని మరియు టైటిల్ డీడ్స్ పరిశీలించుకోవలసిందిగా కోరబడుతున్నారు. వేలంలో పాల్గొన్న తరువాత గెలుపొందిన బిడ్డరుకు బయానా వాపసు ఇవ్వబడదు.
9) ఎట్టి కారణాలు తెలియజేయకుండా టెండరును అంగీకరించుటకు/తిరస్కరించుటకు లేదా అమ్మకంను వాయిదా వేయుటకు/రద్దు చేయుటకు అధీకృత అధికారికి సంపూర్ణ హక్కు గలదు.
10) అమ్మకం అధీకృత అధికారి నిర్ధారణకు లోబడి ఉంటుంది.
11) కాబోయే బిడ్డర్లు ఆస్తి తనిఖీ కోసం టెండరు స్వీకరణకు ఆఖరి తేదీలోగా ఏ పనిరోజునైనా కార్యాలయ పనివేళలలో అధీకృత అధికారి (9363542420) వారిని సంప్రదించవచ్చును.
12) కాబోయే బిడ్డర్లు తమ ఆఫర్‌ను దాఖలు చేసేముందు ఆస్తుల స్థితి/విలువ/టైటిల్/కొలతలు మొదలగువాటికి సంబంధించి తమంతతామె సంతృప్తి చెందవలసి ఉంటుంది. ఆస్తి అన్ని వివరాలు అధీకృత అధికారిచే స్వీకరించబడిన సమాచారం ప్రకారం ఉన్నాయి. మరియు అందువల్ల సమాచారంలో ఏదేని వ్యత్యాసం కొరకు అధీకృత అధికారి బాధ్యత వహించరు.
13) రుణగ్రహీతలు /సహ రుణ గ్రహీతలు /గ్యారంటార్లు/తనఖాపెట్టిన వ్యక్తులు దీనిని అమ్మకం కొరకు 30 రోజుల నోటీసుగా పరిగణించవలెను. ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా పైన తెలిపిన విధంగా పూర్తి రుణబాధ్యతను తీర్చి స్థిరాస్తులు విడిపించుకునేందుకు రుణగ్రహీతలకు చివరి మరియు తుది అవకాశం ఇవ్వబడినది. ఆవిధంగా చేయడంలో విఫలమైతే పైన పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం ఆస్తులు విక్రయించబడతాయి. పైన తెలిపిన చట్టం లేదా ఏదేని ఇతర చట్టం క్రింద కంపెనీకి లభించే ఎటువంటి ఇతర హక్కులకు ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు : శ్రీ N. ఉదయకుమార్ (అధీకృత అధికారి) - 9363542420

తేది : 21.10.2023
మెస్సర్స్ హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HLF) తరఫున
అధీకృత అధికారి

HDFC BANK
హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్.

బ్రాంచి చిరునామా: 1వ అంతస్తు, శ్రీ హరి టవర్స్, నెం.59ఎ-1-5/1, మేరీస్ స్టెల్లా కాలేజ్ ప్రక్కన, విజయవాడ-520008, ఫోన్: 0866-2429130.
రిజిస్టర్డు ఆఫీసు: హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ హౌస్, సేనపతి బపత్ మార్గ్, లోవర్ పెరల్ (పడమర), ముంబాయి-400013.
CIN: L65920MH1994PLC080618, Website: www.hdfcbank.com

స్థిరాస్తుల యొక్క వేలం కొరకు అమ్మకం ప్రకటన (కేవలం ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకం)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) నందలి నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు. సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా కాలమ్ (ఎ)లో సూచించబడిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన / చార్జీచేయబడిన కాలమ్ (సి)లో వివరించబడిన దిగువపేర్కొనబడిన స్థిర ఆస్తి (ఆస్తులు) హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్ (డి)లో తెలిపిన విధంగా సంబాధిత / భౌతిక స్వాధీనత చేసుకోబడినవి. (పూర్వపు హెచ్.డి.ఎఫ్.సి లిమిటెడ్ ను హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్‌తో విలీనం చేయబడింది, గౌరవనీయమైన యన్.సి.ఎల్.టి-ముంబై 17 మార్చి 2023 నాటి ఆర్డర్ ద్వారా ఆమోదించబడిన సమ్మేళనం పథకం ద్వారా పరిమితం చేయబడింది). అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే స్థితి లో (హెచ్.డి.ఎఫ్.సి) సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా విక్రయించబడతాయి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద కాలమ్ (ఎ) లో సూచించిన ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) / సంబంధిత ఋణగ్రహీత(లు) / తనఖా ఋణగ్రహీత(లు) (మరణించినందున) యొక్క చట్టబద్ధవారసులు, చట్టబద్ధ ప్రతినిధులు (తెల్సిన లేదా తెలియనివారైనా), ఎగ్జిక్యూటరు(లు), అడ్మినిస్ట్రేటరు(లు), ఉత్తరాధికారు(లు) మరియు అసైన్(ల)కు సందర్భాన్నిబట్టి ఇందుమూలముగా తెలియజేయడమైనది. అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా www.hdfcbank.com లో ఇవ్వబడిన లింక్‌ను చూడండి.

క్ర. సం.	(ఎ)	(బి)	(సి)	(డి)	(ఇ)	(ఎఫ్)	(జి)	(హెచ్)	(ఐ)
	ఋణగ్రహీత(ల)/తనఖా ఋణగ్రహీత(ల)/ గ్యారంటరు(ల)/సంబంధిత ఋణగ్రహీత(ల)/ తనఖా ఋణగ్రహీత(ల)/గ్యారంటరు(ల) (మరణించినందున) యొక్క చట్టబద్ధ వారసులు, చట్టబద్ధ ప్రతినిధులు (తెల్సిన లేదా తెలియనివారైనా), ఎగ్జిక్యూటరు(లు), అడ్మినిస్ట్రేటరు(లు), ఉత్తరాధికారు(లు) మరియు అసైన్(ల) పేర్లు సందర్భాన్ని బట్టి.	రాబట్టుకోవల్సిన బకాయిలు (హామీగల రుణం) (రూ.)	స్థిరాస్తి వివరాలు/హామీగల ఆస్తి వివరము 1 చ.మీటర్ 10.76 చ.అ.లకు సమానం)	స్వాధీనత రకం	రిజర్వ్ ధర	ధరావతు (రూ.)	వేలం తేది మరియు సమయం	తనిఖీ తేది	బిడ్స్ దాఖలుకు చివరి తేది:
1	శ్రీమతి పిండి సలోమీ (రుణగ్రహీత), శ్రీ పిండి స్టీఫెన్ (సహ-ఋణగ్రహీత) & మెస్సర్స్ పైన్ క్యాస్టిల్ హోమ్ గెస్ట్ హౌస్ (సహ-ఋణగ్రహీత)	డి. 31-డిసెంబర్-21* నాటికి బకాయి రూ.84,26,955/-	కృష్ణాజిల్లా, పటమట యస్.ఆర్.ఓ, విజయవాడ టౌన్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, పటమట, సర్వే.నెం.171/4, మున్సిపల్ వార్డు నెం.29, పాత అసెస్మెంట్ నెం.36075/1, క్రొత్త అసెస్మెంట్ నెం.596231, డోర్.నెం.56-15-41, మొత్తం 524 చ.గ.లు లేదా 438.132 చ.మీ.లలో 80 చ.గ.లు లేదా 66.890 చ.మీ.ల అవిభాజ్యపు స్థలంలో 100 చ.అ.ల పార్కింగ్ ఏరియా, 1850 చ.అ.ల (కామన్ ఏరియాతో గల ప్లింత్ ఏరియా)తో గల "సాయి మిత్ర రెసిడెన్సీ" క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం.జి-1 ఈ దిగువ హద్దులలో మొత్తం భూమికి హద్దులు: **తూర్పు:** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, **దక్షిణం:** కటకం గురవయ్య గారి ఆస్తి, **పడమర:** శ్రీ విహార్ అపార్ట్‌మెంట్ వారి ఆస్తి, **ఉత్తరం:** గణపతి సచ్చిదానంద జ్ఞానబోధ సభా ట్రస్ట్ వారి ఆస్తి. సాయి మిత్ర రెసిడెన్సీ, క్రింది అంతస్తు, ఫ్లాట్ నెం.జి-1కు హద్దులు: **తూర్పు:** మెట్లు మరియు ఉమ్మడి పార్కింగ్, **దక్షిణం:** కటకం గురవయ్య గారి ఆస్తి, **పడమర:** శ్రీ విహార్ అపార్ట్‌మెంట్ కాంపౌండ్ గోడ, **ఉత్తరం:** గణపతి సచ్చిదానంద జ్ఞానబోధ సభా ట్రస్ట్ వారి ఆస్తి. సంప్రదించవలసిన వ్యక్తి: భరత్ - మొబైల్ నెం. 9426794680.	భౌతికంగ	రూ. 80,00,000/- (ఎనభై లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 8,00,000/- (ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే)	15-11-2023 నాటి ఉ 11.00 గంll నుండి 12.00 గంll మధ్య (5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో అమ్మకం ముగిసే వరకు)	06-11-2023 ఉll 11 గంll నుండి సాll 4 గంll మధ్య	14-11-2023 నాటి సాయంత్రం 05.15 లోగా

*చెల్లింపు మరియు / లేదా వసూలు తేది వరకు వర్తించు విధంగా సాలుకు 18% చొప్పున తదుపరి వడ్డీ, అయిన సంభవనీయ ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరా సహా.
HDFC యొక్క అధీకృత అధికారికి తెల్సినంత మరియు అతని వద్ద ఉన్న సమాచారం మేరకు పై స్థిరాస్తులు / హామీగల ఆస్తులకు సంబంధించి ఎట్టి ఎన్‌కంబ్రెన్సులు లేవు.

తేది : 21-10-2023
ప్రదేశము : విజయవాడ
సం/- అధీకృత అధికారి
హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్